క్లుప్తంగా

రోలర్ స్కేటింగ్‌లో ప్రథమ స్థానం


ప్రతిభ కనబరిచిన బట్టు శతమన్యు

మిర్యాలగూడ టౌన్ : పట్టణానికి చెందిన బట్టు శతమన్యు హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో జీఆర్ఎస్ అకాడమి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన రోలర్ స్కేటింగ్ పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి బంగారు పథకాన్ని కైవసం చేసుకున్నారు. పట్టణంలోని స్త్రీల వైద్యుల నిపుణురాలు డాక్టర్ రమాదేవి, న్యాయవాది బట్టు వెంకటేశ్వర్లు కుమారుడు బట్టు శతమన్యు విశ్వభార్గవి హైస్కూల్‌లో నాల్గొ తరగతి చదువుతున్నాడు. రోలర్ స్కేటింగ్‌లో శతమన్యు ఇప్పటికే జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణిస్తూ మంచి ప్రతిభాను కనబరిచి బహుమతుల పొందాడు. ఈ బుడతడు తొమ్మిదేళ్ల వయస్సును మంచి ప్రతిభాను కనబరచడం వలన పలువురు అభినందిస్తున్నారు.

యాదవ సంఘం నూతన కమిటీ ఎన్నిక

చింతపల్లి : అఖిలభారత యాదవ మహాసభ మండల నూతన కమిటీని ఆదివారం మండల కేంద్రంలోని సాయి సుమంగళి గార్డెన్స్ లో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా దాసరి నిరంజన్, వర్కింగ్ అధ్యక్షుడిగా గుండెబోయిన కొండల్, ఉపాధ్యక్షుడిగా సిమర్ల కృష్ణ, నేరేటి వెంకటయ్య, ముడిగా మల్లేష్, ప్రధాన కార్యదర్శిగా వెంకటయ్య, కార్యదర్శులుగా నందయ్య, లింగం, సంయుక్త కార్యదర్శిగా శ్రీను, శ్రీశైలం, పరమేష్, ప్రచార కార్యదర్శిగా రంగయ్య, కోశాధికారిగా వెంకటయ్యతో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

జాతీయ స్థాయి క్రీడాకారుడికి సన్మానం


క్రీడాకారుడికి కిట్టు అందజేస్తున్న ఎంబీఏ సభ్యులు

మిర్యాలగూడ అర్బన్ : నేషనల్ అండర్-15బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీల్లో విజేతగా నిలిచిన పట్టణానికి చెందిన శశాంక్‌ను ఆదివారం స్థానిక ఇండోర్ స్టేడియంలో మిర్యాలగూడ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం క్లియో స్పోర్ట్స్ సహకారంతో రూ.25వేల విలువగల బ్యాడ్మింటన్ కిట్టును అసోసియేషన్ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పలువురు సభ్యులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి ఎస్ఐగా వీరశేఖర్

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : తిరుమలగిరి మండల నూతన ఎస్ఐగా వీరశేఖర్ నియమితులయ్యారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న శ్రీనునాయక్‌కు సీఐగా ఉద్యోగొన్నతి పొందడంతో నల్లగొండ వీఆర్‌లో ఉన్న వీరశేఖర్‌ను తిరుమలగిరి సాగర్ మండలం నూతన ఎస్ఐగా నియమిస్తూ ఆదివారం ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. వీరశేఖర్ నేడు బాధ్యతలు చేపట్టనున్నట్లు తెలిసింది.

బీసీ గర్జన సభకు తరలి రావాలి

వేములపల్లి : నవంబర్ 3న మిర్యాలగూడలో నిర్వహించే బీసీ గర్జన సభకు బీసీలందరూ తరలిరావాలని వేములపల్లి మాజీ సర్పంచ్ నాగవెల్లి మధు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీసీ హక్కుల కోసం, రాజ్యాధికారం కోసం బీసీలందరూ ఐక్యంగా ఉద్యమించాలన్నారు. నవంబర్ 3న నిర్వహించే బీసీ గర్జనకు రాష్ట్ర నలుమూలల నుంచి బీసీ ముఖ్య నాయకులు వస్తున్నందున బీసీలంతా పార్టీలకతీతంగా తరలివచ్చి బీసీల సత్తా చాటాలన్నారు.

ఎస్ఎఫ్ఐ సంబరాలు



సంబరాలు చేసుకుంటున్న విద్యార్థులు

నల్లగొండ టౌన్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ ప్యానెల్ విజయం సాధించడంపై ఆదివారం నల్లగొండ పట్టణంలోని సుభాష్ విగ్రహం వద్ద ఎస్ఎఫ్ఐ విద్యార్థులు బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్, కంబంపాటి శంకర్, బొట్టు శివకుమార్, నవదీప్, కిరణ్, జోసెఫ్, స్పందన, సిరివెన్నెల, పల్లవి, మధు, శంకర్, సంపత్, సన్ని, విఘ్నేష్, వర్షిత్, పాల్గొన్నారు.

వీధుల్లో మురుగు.. రాకపోకలకు ఇక్కట్లు

పల్లె వీధులు మురికికూపాలుగా మారాయి. పెద్దవూర మండలంలోని సంగారం, వెల్మగూడెం, పెద్దగూడెం, లింగంపల్లి, శిర్సనగండ్ల తదితర గ్రామాల్లో సీసీ రోడ్లపై నిలిచిన వర్షపునీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీరు నిల్వ ఉంటుండడంతో దోమలు వృద్ధి చెంది వ్యాధుల బారిన పడుతున్నారు. గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపర్చాలని ప్రజలు వేడుకుంటున్నారు.

– పెద్దవూర


తుమ్మచెట్టు స్టేజీ వద్ద హైవే వెంట నిలిచిన నీరు


సంగారంలో రోడ్డుపై పారుతున్న మురుగునీరు


పెద్దగూడెంలో వీధిలో నిలిచిన నీరు


వెల్మగూడెంలో రోడ్డుపైనే పారుతున్న మురుగు

ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వమే కొంటుంది


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి

గుర్రంపోడు : రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులకు మద్దతు ధర పొందేలా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బంది లేకుండా అన్ని వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. గన్ని బ్యాగులు సరిపడా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తగుళ్ల సర్వయ్య, మండల వ్యవసాయాధికారి కంచర్ల మాదవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్, కాంగ్రెస్ నాయకులు కంచర్ల వెంకటేశ్వర్‌రెడ్డి, కుప్ప రాములు, సూదిని జగదీశ్వర్‌రెడ్డి, చినసత్తయ్య యాదవ్, యాదవరెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి : గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ ప్రసీడ్ ఆస్పత్రి వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైద్యశిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ ముచర్లయాదగిరి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకులనాగభూషణం, ప్రశాంత్, హరినాయక్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.


వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న ఎమ్మెల్యే బాలునాయక్

సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం


మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు ప్రభావతి

గుర్రంపోడు : ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపోరాటాలను ఉధృతం చేయాలని, అందుకు సీపీఎం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం గుర్రంపోడులో నిర్వహించిన సీపీఎం మండల మహాసభలో ఆమె మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల సమస్యలు పరిష్కరించకుండా కుల మతవర్గ విభేదాలు సృష్టిస్తున్నాయన్నారు. అణగారిన వర్గాలను దోపిడీ నుంచి విముక్తి చేసేందుకు సీపీఎం కార్యకర్తలు తుదిశ్వాస వరకు పోరాడాలన్నారు. అమరుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వనమాల కామేశ్వర్, బి. శివ, జి. మల్లయ్య, లాలయ్య, ఈదయ్య, సర్వయ్య, సీపీఎం కార్యకర్తలు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారులకు అన్నదానం


బట్టుగూడెంలో అన్నదానంలో పాల్గొన్న అయ్యప్పమాలధారులు

పెద్దవూర : మండలంలోని బట్టుగూడెం గ్రామానికి చెందిన కూన్‌రెడ్డి విజయారెడ్డి-పారిజాత దంపతులు పది రోజులుగా అయ్యప్ప, ఆంజనేయ మాలధారులకు అన్నదానం నిర్వహిస్తున్నారు. బట్టుగూడెం, కొత్తగూడెం, నాయనవానికుంట, నడ్డివారిగూడెం, గర్నెకుంట గ్రామాలకు చెందిన 40 మందికి పైగా మాలధారులకు ప్రతిరోజూ మధ్యాహ్న సమయంలో బిక్షను పెడుతున్నారు. ఈ సందర్భంగా ఇష్ట కామేశ్వర, అయ్యప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు గాలి సైదిరెడ్డి, కాసర్ల శంకర్, కత్తి ప్రభాకర్‌రెడ్డి, నక్కల శంకర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, శ్రీరాములు, కొండలు, సతీష్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, సన్నీ, మధుసూదన్‌రెడ్డి, రాహుల్‌రెడ్డి పాల్గొన్నారు.

3న డీఎస్పీ కార్యకర్తల సమ్మేళనం

హాలియా : వచ్చే నెల 3న హైదరాబాద్‌లో ధర్మసమాజ్ పార్టీ(డీఎస్పీ) ఆవిర్భావ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు తలారి రాంబాబు తెలిపారు. ఆదివారం ఆయన అనుముల మండలంలో ధర్మ సమాజ్ పార్టీ (డీఎస్పీ)మొదటి కార్యకర్తల మహా సమ్మేళన కరపత్రాలు ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. పార్టీ ఆవిర్భవించి ఏడాది పూర్తి చేసుకుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, ఎకరం భూమి, 4గదుల ఇల్లు తదితర డిమాండ్ల సాధనకై పార్టీ ధర్మ యుద్ధం చేస్తుందని తెలిపారు. నవంబరు 3న హైదరాబాద్‌లో నిర్వహించే సమ్మేళానికి అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు, హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మామిడి రవి,గోవర్ధన్, వంశీ, రాజు, సురేష్ పాల్గొన్నారు

29న మహా ధర్మయుద్ధ మహాసభ

నేరేడుచర్ల : నల్లగొండ పట్టణంలో ఈనెల 29న నిర్వహించే మహా ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అరుణ్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్ల వర్గీకరణకు సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాటను విస్మరించి మాదిగలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ వైఖరీని నిరసిస్తూ నల్లగొండలో మహాసభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మహాసభకు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం అందజేత


నాగయ్యకు ఆర్థిక సాయం అందజేస్తున్న రఫీ

మిర్యాలగూడ : రోడ్డు ప్రమాదంలో గాయపడిన బైరం నాగయ్యను ఆపద్బంధం ఫౌండేషన్ చైర్మన్ రఫీ ఆదివారం దామరచర్లలో పరామర్శించారు. అనంతరం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాల లక్ష్మీసత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ గణపురం కృష్ణయ్య, బంటు రాము, బైరం గోపి, శిరసాల లక్ష్మణ్, కర్నాటి నాగిరెడ్డి, మోదాల కృష్ణంరాజు, శిరసాల నాగయ్య, బైరం సత్యనారాయణ, మీసాల చంద్రశేఖర్, బైరం గురవయ్య, నవీన్, బంగారు, సైదిరెడ్డి, వలీ తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులు సామాజిక సేవలో పాల్గొనాలి


సామూహిక జన్మదిన వేడుకల్లో పాల్గొన్న విశ్రాంత ఉద్యోగులు

హుజూర్‌నగర్ : రిటైర్డ్ ఉద్యోగులు సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రావెళ్ల సీతారామయ్య అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం భవనంలో ఈనెలలో జన్మించిన రిటైర్డ్ ఉద్యోగుల సామూహిక జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పెన్షనర్ల సంఘం తమ ఉనికిని కాపాడుకోవాలంటే సంఘ సేవ ప్రధానమని అన్నారు. సంపద సృష్టించకుండా ప్రభుత్వం ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని అన్నారు. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉంచుకోవడం ఎంతవరకు సబబని ఆయన ప్రశ్నించారు. ఉద్యోగుల కోరికలు పరిష్కరించమని అడిగితే ప్రభుత్వానికి ఆదాయం లేదని కుంటి సాకులు చెప్పడం సరికాదన్నారు. వచ్చే డిసెంబర్ నాటికి ఉద్యోగులకు నగదు రహిత హెల్త్ కార్డులు అందే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అనంతరం జన్మదిన వేడుకలు జరుపుకున్న పెన్షనర్లు అల్వాల చంద్రయ్య, వెంకట రంగయ్య, జగన్నాథచార్యులు, ధెరిస్సాలను శాలువాలు, మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాంబాబు, సంఘం నాయకులు పూర్ణచంద్రారెడ్డి, మొయినుద్దీన్, దేవదానం, ఎస్.వెంకటేశ్వరరావు, తాటి ప్రభాకర్ రెడ్డి, ఎంఎస్ఎన్ రాజు, రఘునాథ్, పీఎల్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం జెండా ఆవిష్కరణ


జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

చందంపేట : నేరెడుగొమ్ము మండల కేంద్రంలో ఆదివారం వడ్డెర సంఘం జెండాను ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలుమల్లు మాట్లాడుతూ వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలని, కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మహేష్, జిల్లా కార్యదర్శి గుండెకోట వెంకటయ్య, మండల అధ్యక్షుడు వరికుప్పల రాములు, రాములు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల పక్షాన ఐఎన్‌టీయూసీ పోరాటం


కండువాలు కప్పి ఐఎన్‌టీయూసీలోకి ఆహ్వానిస్తున్న యరగాని నాగన్న

హుజూర్‌నగర్ : కార్మికుల పక్షాన ఐఎన్‌టీయూసీ నిరంతరం పోరాటం చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. పట్టణంలోని సంఘం కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుడు చిట్యాల అమర్నాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో వివిధ యూనియన్లకు చెందిన బిల్డింగ్ వర్కర్లు ఆదివారం ఐఎన్‌టీయూసీలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన సంఘం కండువాలను కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం నాగన్నగౌడ్ మాట్లాడారు. బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ బోర్డులో 2011నుంచి అమలవుతున్న అన్ని పథకాలను ఎలాంటి సవరణలు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. అదేవిధంగా లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు అలసత్వం లేకుండా ఆన్‌లైన్ సేవలను త్వరితగతిన వేగవంతం చేయాలని కోరారు. మంత్రి ఉత్తమ్ నియోజకవర్గంలోని కార్మికులు కర్షకులు, యువత కోసం నూతన ఇండ్ల నిర్మాణం, ఐటీఐ, స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్లను ఏర్పాటు చేసి ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు గొప్ప అవకాశాన్ని కల్పిస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్య, జిల్లా నాయకులు చింతకాయల రాము, అనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లోనూ రాణించాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీనివాస్‌నగర్‌లోని బీసీ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి వాలీబాల్, కబడ్డీ, ఖోఖో పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా మంచి భవిష్యత్ ఉంటుందని, ఆ దిశగా విద్యార్థులు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడల వల్ల శారీరక దృఢత్వంతోపాటు మానసికొల్లాసం అలవరుడుతుందన్నారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. బాలికలను క్రీడల్లోనూ ప్రోత్సహిస్తున్న ఉపాధ్యాయులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీఓ బైరెడ్డి సంధ్య, ప్రిన్సిపాల్ ఉమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ సరిత, పీడీ ఇందిరారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు సజ్జల రవీందర్‌రెడ్డి, చిలుకూరి బాలు, జిందా, టీడబ్ల్యూ అనూష, నాగలక్ష్మీ, సరిత, పీఈటీ శాంతి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు పెంచిన పెన్షన్ ఇవ్వాలి


సమావేశంలో పాల్గొన్న వికలాంగులు

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా వికలాంగులకు రూ. 6016 ఇస్తామని ప్రకటించినందున తక్షణమే ఆ పింఛన్లు ఇచ్చి మాటనిలుపుకోవాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త వెంకన్నయాదవ్ కోరారు. ఆదివారం పట్టణంలోని ఆ సంఘం రాష్ట్ర నేత ఎండీ అహ్మద్‌ఖాన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వికలాంగులకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎరుకుల హక్కుల పోరాట సమితి(వైహెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు వజ్జగిరి అంజయ్య, వీహెచ్‌పీఎస్ సీనియర్ నాయకులు మేక నాగరాజు, పాల్వాయి సుధాకర్, మహిళ అధ్యక్షురాలు చైతన్యరెడ్డి, దర్శనం సైదులు, తాళ్లపల్లి సురేష్, మదన్‌మోహన్‌నాయక్, రాచూరి సైదులు, గంగాధర్, సుధాకర్, సురేష్, పరమేశ్వరి, వెంకన్న, నగేష్, సాజిద్, జగదీష్, శ్రీను, బేగం, సత్యనారాయణ, నసిరుద్దీన్‌బాబా, అంజయ్య పాల్గొన్నారు.

ఉద్యోగులకు మూడు డీఏలు విడుదల చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న రాపోలు పరమేశ్

మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కనీసం మూడు డీఏలు తక్షణమే విడుదల చేయాలని బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు రాపోలు పరమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సంఘం కార్యాలయంలో నిర్వహించిన ఉద్యోగుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమిస్తామన్నారు. గ్రూప్-1 ఓపెన్ కేటగిరి పోస్టులకు 1:50 నిష్పత్తిలో ఎంపికైన అభ్యర్థుల జాబితాలో ఎంత మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగుల వర్గాలు ఎంత మంది ఉన్నారో ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. జీఓ నంబర్ 55ప్రకారం అభ్యర్థులకు న్యాయం చేయాలని, బీసీలకు నష్టం కలిగించే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సమీక్ష చేయాలన్నారు.ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఉపాధ్యక్షులు కోటేశ్వరాచారి, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

బెటాలియన్ పోలీసుల డిమాండ్లు నెరవేర్చాలి

నల్లగొండ: బెటాలియన్ పోలీసుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని తెలంగాణ మట్టి మనిషి వి.పాండురంగారావు ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. ఆందోళన చేస్తున్న పోలీస్ కుటుంబాలను వేధించవద్దని, వారి ఉద్యోగాలు తొలగించవద్దని కోరారు. తెలంగాణ ప్రత్యేక పోలీస్ బలగాల కుటుంబసభ్యులు చేస్తున్న ఆందోళన న్యాయమైందని, ప్రజలు వారికి మద్దతు ఇవ్వాలని కోరారు.

30న సదర్ ఉత్సవం

రామగిరి (నల్లగొండ): నల్లగొండ పట్టణంలో ఈ నెల 30న జరగనున్న యాదవుల సదర్ ఉత్సవాన్ని విజయవంతం చేయాలని సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మద్ది శ్రీనివాస్‌యాదవ్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో సదర్ ఉత్సవ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. పిల్లి రామరాజుయాదవ్, ఎల్వీ యాదవ్, అల్లి సుభాష్‌యాదవ్, తరాల పరమేశ్ యాదవ్, గుండెబోయిన జానయ్యయాదవ్, గంగుల చందువంశీయాదవ్, బెల్లి నాగరాజుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలి

రామగిరి(నల్లగొండ): ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలని ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పులి లక్ష్మయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో వివిధ సంస్థల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర జనరల్ సెక్రటరీ గోవర్ధన్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

ఆదాయం వేటలో మున్సిపాలిటీ

- పక్కాగా ఆస్తి పన్ను విధించేలా చర్యలు
- భవనాల విస్తీర్ణం తనిఖీ


మిర్యాలగూడ పట్టణ వ్యూ

మిర్యాలగూడ టౌన్ : ఆదాయం మార్గాలను పెంచుకునేందుకు మున్సిపాలిటీ వివిధ మార్గాలను అన్వేషిస్తుంది. దీనిలో భాగంగా ఆస్తి పన్నులు పెంచుకునేందుకు అన్ని చర్యలను చేపట్టనుంది. ఇందులో భాగంగానే నూతనంగా భవనం నిర్మాణం చేసిన వారు వెంటనే ఆస్తి పన్నులు చెల్లించేలా చర్యలను తీసుకుంటుంది. ఆరు సర్కిళ్లుగా విభజించి ఆయా సర్కిళ్లల్లో పని చేస్తున్న ఆరుగురు బిల్ కలెక్టర్ల ద్వారా నిబంధనలకు అనుగుణంగా మున్సిపాలిటీలో నోటీసులను జారీ చేస్తున్నారు. మున్సిపాలిటీలో చాలా ప్రాంతాల్లో ఇంటి పన్నుల విధింపులో తేడాలున్నాయి. అయితే ప్రస్తుతం మున్సిపాలిటీలో అసైస్‌మెంటు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భవనాలతో కలిసి సుమారు 30వేల వరకు గృహాలున్నాయి. గతంలో బిల్ కలెక్టర్లు ఇలాంటివి పరిశీలించి ఇంటి పన్నులను పెంచేవారు. కొందరు ఇలాంటి సందర్భాల్లో చేతివాటం ప్రదర్శించి ఇంటి పన్నులను తక్కువ వేసి వారి వద్ద డబ్బులు తీసుకున్న ఘటనలూ చాలా ఉన్నాయి. దీంతో చాలా ఏళ్లుగా ఇంటి పన్నులను తగ్గించడం, పెంచడం, కొత్త నంబర్లు కేటాయింపు తదితర వాటిలో మున్సిపల్ శాఖ బిల్ కలెక్టర్ల బాధ్యతను కత్తిరించారు. ఆయా ఇళ్లకు వెళ్లి పన్నులను పెంచే అధికారం బిల్ కలెక్టర్లకు లేకుండా ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం స్వయంగా (సెల్ఫ్ అసెస్‌మెంట్) ఇంటి నంబరు పొందే అవకాశం యాజమానులకే ఇచ్చారు. చాలా వరకు నంబర్లు పొంది తక్కువ మొత్తంలో ఇంటి పన్నులను చెల్లిస్తున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు తమ నిర్ణయాన్ని పునః మీక్షించుకుంటున్నారు.

బిల్ కలెక్టర్లకే బాధ్యతలు

ఆన్‌లైన్ ద్వారా సెల్ఫ్ అసెస్‌మెంట్‌ను అమల్లోకి తీసుకువచ్చిన తరువాత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలను నిర్వహించడంలో దాదాపు తగ్గింది. తద్వారా సమస్యలు ఉత్పన్నం అవుతుండటంతో పాటు భవనాలకు రావాల్సిన ఆస్తి పన్నుల కంటే తక్కువ వస్తుండటంతో అసెస్‌మెంట్ చేసుకొని భవనాలను, వాస్తవ విస్తీర్ణం కంటే తక్కువ తక్కువ విస్తీర్ణానికే ఆస్తి పన్నులు చెల్లిస్తున్న భవనాలను తనిఖీ చేసి సరైనా అస్తి పన్నులు వసూలు చేసే బాధ్యతలను బిల్‌కలెక్టర్లకు అప్పగించారు. దీంతో అసెస్‌మెంట్ చేసుకొని వారికి చేసుకోవాల్సిందిగా సుమోటోగా నోటీసులను జారీ చేస్తున్నట్లు తెలుస్తుంది. భవనాలను తనిఖీ చేస్తూ వాస్తవంగా అనుమతి పొందిన విస్తీర్ణం, ప్రస్తుత విస్తీర్ణం. అనుమతి పొందిన అపార్ట్‌మెంట్, అంతస్తులు, అంతకంటే తక్కువగా వెలిసిన అంతస్తులు తదితర వాటిని గుర్తించి అందుకు అనుగుణంగా నోటీసులను జారీ చేస్తూ ఆస్తి పన్నులు చెల్లించాల్సిందిగా అధికారులు సూచిస్తున్నారు. అయితే మున్సిపాలిటీలోని పలు ప్రాంతాల్లో నివాస భవనాలు, కోచింగ్ సెంటర్లు, హోటళ్లు, రెస్టారెంట్లు కళకళలాడుతున్నాయి. అదే విధంగా మరి కొన్ని దుకణాలు నడుస్తున్నాయి. ఎలాంటి వాటిని తనిఖీలు చేసినా వాణిజ్య భవనాల కింద ఆస్తి పన్నులను విధిస్తే మున్సిపాలిటీకి మరింత ఆదాయం పెరుగుతుంది.